# ఆదికాండము 50వ అధ్యాయము

## యోసేపు తన తండ్రిని పాతిపెట్టుటకు

యోసేపు తన తండ్రి ముఖముమీద పడి అతని గూర్చి యేడ్చి అతని ముద్దుపెట్టుకొనెను.। తరువాత 2 యోసేపు సుగంధ ద్రవ్యములతో తన తండ్రి శవమును సిద్ధపరచవలెనని తన దాసులైన వైద్యులకు ఆజ్ఞాపించెను గనుక ఆ వైద్యులు ఇశ్రాయేలును సుగంధ ద్రవ్యములతో సిద్ధపరచిరి.। 3సుగంధ ద్రవ్యములతో సిద్ధబరచబడు వారికొరకు దినములు సంపూర్ణమగునట్లు అతనికొరకు నలుబది దినములు సంపూర్ణమాయెను. అతనిగూర్చి ఐగుప్తీయులు డెబ్బది దినములు అంగలార్చిరి. 4 అతనిగూర్చిన అంగలార్పు దినములు గడచిన తరువాత యోసేపు ఫరో యింటివారితో మాటలాడి- మీ కటాక్షము నామీద నున్న యెడల మీరు అనుగ్రహించి నా మనవి ఫరో చెవిని వేసి 5- నా తండ్రి నాచేత ప్రమాణము చేయించి -ఇదిగో నేను చనిపోవుచున్నాను, కనానులో నా నిమిత్తము సమాధి త్రవ్వించితిని గదా,అందులోనే నన్ను పాతిపెట్టవలెనని చెప్పెను. కాబట్టి సెలవైతే నేనక్కడికి వెళ్లి నా తండ్రిని పాతిపెట్టి మరల వచ్చెదనని చెప్పుడనెను. 6 అందుకు ఫరో-అతడు నీచేత చేయించిన ప్రమాణము చొప్పున వెళ్లి నీ తండ్రిని పాతిపెట్టుమని సెలవిచ్చెను.

**Chapter 50:*The mourning for Jacob.*** 50:1 And Joseph fell upon his father's face, and wept upon him, and kissed him. 50:2 And Joseph commanded his servants the physicians to embalm his father: and the physicians embalmed Israel. 50:3 And forty days were fulfilled for him; for so are fulfilled the days of those which are embalmed: and the Egyptians mourned for him threescore and ten days. 50:4 And when the days of his mourning were past, Joseph spake unto the house of Pharaoh, saying, If now I have found grace in your eyes, speak, I pray you, in the ears of Pharaoh, saying, 50:5 My father made me swear, saying, Lo, I die: in my grave which I have digged for me in the land of Canaan, there shalt thou bury me. Now therefore let me go up, I pray thee, and bury my father, and I will come again. 50:6 And Pharaoh said, Go up, and bury thy father, according as he made thee swear.

## యాకోబు అంత్య క్రియలు

7 కాబట్టి యోసేపు తన తండ్రిని పాతిపెట్టుటకు పోయెను; అతనితో ఫరో యింటి పెద్దలైన అతని సేవకులందరును 8 ఐగుప్తు దేశపు పెద్దలందరును 8 యోసేపు యింటివారందరును అతని సహోదరులును అతని తండ్రి ఇంటివారును వెళ్లిరి. వారు తమ పిల్లలను తమ గొఱ్ఱెల మందలను తమ పశువులను మాత్రము గోషెను దేశములో విడిచి పెట్టిరి. 9 మరియు రథములును రౌతులును అతనితో వెళ్లినందున ఆ సమూహముబహువిస్తారమాయెను. 10 యొర్దానునకు అవతలనున్న ఆరదు కళ్లమునొద్దకు చేరి అక్కడ బహు ఘోరముగా అంగలార్చిరి. అతడు తన తండ్రినిగూర్చి యేడు దినములు దుఃఖము సలిపెను. 11ఆ దేశమందు నివసించిన కనానీయులుఆరదు కళ్లము నొద్ద ఆ దుఃఖము సలుపుట చూచి- ఐగుప్తీయులకు ఇది మిక్కటమైన దుఃఖమని చెప్పుకొనిరి గనుక దానికి ఆబేల్ మిస్రాయిము అను పేరు పెట్టబడెను, అది యొర్దానునకు అవతలనున్నది. 12 అతని కుమారులు తన విషయమై అతడు వారి కాజ్ఞాపించినట్లు చేసిరి. 13 అతని కుమారులు కనాను దేశమునకు అతని శవమును తీసికొనిపోయి మక్పేలా పొలమందున్న గుహలో పాతిపెట్టిరి. దానిని ఆ పొలమును అబ్రాహాము తనకు శ్మశానముకొరకు స్వాస్థ్యముగా నుండు నిమిత్తము మమ్రేయెదుట హిత్తీయుడైన ఎఫ్రోనుయొద్ద కొనెను. 14 యోసేపు తన తండ్రిని పాతిపెట్టిన తరువాత అతడును అతని సహోదరులును అతని తండ్రిని పాతిపెట్ట వెళ్లిన వారందరును తిరిగి ఐగుప్తునకు వచ్చిరి.

***His funeral.*** 50:7 And Joseph went up to bury his father: and with him went up all the servants of Pharaoh, the elders of his house, and all the elders of the land of Egypt, 50:8 And all the house of Joseph, and his brethren, and his father's house: only their little ones, and their flocks, and their herds, they left in the land of Goshen. 50:9 And there went up with him both chariots and horsemen: and it was a very great company. 50:10 And they came to the threshingfloor of Atad, which *is* beyond Jordan, and there they mourned with a great and very sore lamentation: and he made a mourning for his father seven days. 50:11 And when the inhabitants of the land, the Canaanites, saw the mourning in the floor of Atad, they said, This *is* a grievous mourning to the Egyptians: wherefore the name of it was called Abel-mizraim, which *is* beyond Jordan. 50:12 And his sons did unto him according as he commanded them: 50:13 For his sons carried him into the land of Canaan, and buried him in the cave of the field of Machpelah, which Abraham bought with the field for a possession of a buryingplace of Ephron the Hittite, before Mamre. 50:14 And Joseph returned into Egypt, he, and his brethren, and all that went up with him to bury his father, after he had buried his father.

## సహోదరులు యోసేపును క్షమించుమని కోరుట- ఓదార్చిన యోసేపు

15 యోసేపు సహోదరులు తమ తండ్రి మృతిపొందుట చూచి-ఒకవేళ యోసేపు మనయందు పగపట్టి మనమతనికి చేసిన

కీడంతటి చొప్పున మనకు నిశ్చయముగా కీడు జరిగించుననుకొని16 యోసేపునకు ఈలాగు వర్తమానమంపిరి17. – నీ తండ్రి తాను చావక మునుపు ఆజ్ఞాపించినదేమనగా – మీరు యోసేపుత నీ సహోదరులు నీకు కీడుచేసిరి గనుక దయచేసి వారి అపరాధమును వారి పాపమును క్షమించుమని అతనితో చెప్పుడనెను. కాబట్టి దయచేసి నీ తండ్రి దేవుని దాసుల అపరాధము క్షమించుమనిరి. వారు యోసేపుతో ఈలాగు మాటలాడుచుండగా అతడు ఏడ్చెను. 18మరియు అతని సహోదరులు పోయి అతని యెదుట సాగిలపడి–ఇదిగో మేము నీకు దాసులమని చెప్పగా 19 యోసేపు – భయపడకుడి, నేను దేవుని స్థానమందున్నానా? 20మీరు నా కు కీడుచేయ నుద్దేశించితిరి గాని నేటిదినమున జరుగుచున్నట్లు, అనగా బహు ప్రజలను బ్రదికించునట్లుగా అది మేలుకే దేవుడు ఉద్దేశించెను. 21 కాబట్టి భయపడకుడి, నేను మిమ్మును మీ పిల్లలను పోషించెదనని చెప్పి వారిని ఆదరించి వారితో ప్రీతిగా మాటలాడెను.

***Joseph's brethren crave his pardon, He comforts them.*** 50:15 And when Joseph's brethren saw that their father was dead, they said, Joseph will peradventure hate us, and will certainly requite us all the evil which we did unto him. 50:16 And they sent a messenger unto Joseph, saying, Thy father did command before he died, saying, 50:17 So shall ye say unto Joseph, Forgive, I pray thee now, the trespass of thy brethren, and their sin; for they did unto thee evil: and now, we pray thee, forgive the trespass of the servants of the God of thy father. And Joseph wept when they spake unto him. 50:18 And his brethren also went and fell down before his face; and they said, Behold, we *be* thy servants. 50:19 And Joseph said unto them, Fear not: for *am* I in the place of God? 50:20 But as for you, ye thought evil against me; *but* God meant it unto good, to bring to pass, as *it is* this day, to save much people alive. 50:21 Now therefore fear ye not: I will nourish you, and your little ones. And he comforted them, and spake kindly unto them.

## యోసేపు మరణము

22 యోసేపు అతని తండ్రి కుటుంబపువారును ఐగుప్తులో నివసించిరి, యోసేపు నూటపది సంవత్సరములు బ్రదికెను. 23 యోసేపు ఎఫ్రాయిము యొక్క మూడవ తరము పిల్లలను చూచెను; మరియు మనష్షే కుమారుడైన మాకీరునకు కుమారులు పుట్టి యోసేపు ఒడిలో ఉంచబడిరి.24 యోసేపు తన సహోదరులను చూచి– నేను చనిపోవుచున్నాను; దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చి, యీ దేశములోనుండి తాను అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో ప్రమాణము చేసియిచ్చిన దేశమునకు మిమ్మును తీసికొని పోవునని చెప్పెను 25మరియు యోసేపు –దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడవచ్చును; అప్పుడు మీరు నా యెముకలను ఇక్కడ నుండి తీసికొని పోవలెనని చెప్పి ఇశ్రాయేలు కుమారులచేత ప్రమాణము చేయించు కొనెను. 26 యోసేపు నూటపది సంవత్సరముల వాడై మృతిపొందెను. వారు సుగంధ ద్రవ్యములతో అతని శవమును సిద్ధపరచి ఐగుప్తు దేశమందు ఒక పెట్టెలో ఉంచిరి.

***Joseph's direction concerning his bones, His death.*** 50:22 And Joseph dwelt in Egypt, he, and his father's house: and Joseph lived an hundred and ten years. 50:23 And Joseph saw Ephraim's children of the third *generation:* the children also of Machir the son Manasseh were brought up upon Joseph's knees. 50:24 And Joseph said unto his brethren, I die: and God will surely visit you, and bring you out of this land unto the land which he sware to Abraham, to Isaac, and to Jacob. 50:25 And Joseph took an oath of the children of Israel, saying, God will surely visit you, and ye shall carry up my bones from hence. 50:26 So Joseph died, *being* an hundred and ten years old: and they embalmed him, and he was put in a coffin in Egypt.